

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 264 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 20, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## యూరియా అందక

# రైతులు గోస పడుతున్నారు

యూరియా "సౌకర్యంకోసం" "యువ రైతుల" ఎదురుచూపు

కల్తీ యూరియాపై కన్నేయండి.. రైతులపై కేంద్రం మొండి వైఖరి నశించాలి

కేంద్రం తక్షణమే యూరియా రిలీజ్ చేయాలి

సామాన్య రైతులను టార్గెట్ చేసుకొని వ్యాపారం చేస్తున్నారు

ఆపదలో ఉన్న రైతులను ఆదుకోవాలి.. కొట్టుకొస్తున్న వర్షాలకు మత్తడవుతున్న పొలాలు

యూరియా తయారీ గోదాములపై విచారం జరిపించాలి

సామాన్య రైతుల అరిగోశను పట్టించుకోండి.. ఆపదలో ఉన్న రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత

నాసిరకం యూరియాతో రైతుల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది

తూకానికి తగ్గింపులో యూరియా బస్తాల తయారీ చలామణి

సకాలంలో రైతాంగానికి అందుబాటులోనికి రాని యూరియా..
మంత్రులంతా ఒక్కసారి రైతులపై మనసు పెట్టండి : డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

అరకోర యూరియాతో రైతంగం అల్లాడిపోతున్నారని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రాష్ట్రానికి సకాలంలో సరిపడా యూరియాను సరఫరా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుండడంతో కావలసినంత యూరియా రాకపోగా రైతులు పడరాని పాట్లు పడుతున్నారన్నారు.సకాలంలో యూరియాను రిలీజ్ చేయడానికి కేంద్రానికి ఎందుకు మనసు ఒప్పడం లేదు దేశ రైతులకు తెలియజేయాలన్నారు.వర్షాకాల పంటకు రైతుకు కావలసిన యూరియాలు సరఫరా చేయడంలో ఆలస్యం జరుగుతున్నందున రైతుల పంటకు నష్టం జరిగే ఆస్కారం ఉందన్నారు.రైతు ప్రభుత్వాలని చెప్పుకునే ప్రభుత్వాలన్ని రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు.రైతులకు మేలు జరిగినట్లయితే సకాలంలో పంట పండించి ప్రభుత్వాలకు ధాన్యాన్ని అందించడం వల్ల ప్రజలు మూడు పూటల భోజనం చేసే ఆస్కారం లభిస్తుందన్నారు.కేంద్రం కావాలనే రైతులను వేధిస్తుందని ప్రతిపక్ష నేతలందరూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతూ నిరసనలు ధర్నాలు చేస్తూ ఉండగా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం బల ప్రయోగాన్ని ఉపయోగిస్తూ తన పంతం నెగ్గించుకుంటున్నదే తప్ప రైతులను సకాలంలో ఆదుకోలేకపోతుందన్నారు.రైతు సమాజాన్ని తీవ్ర నష్టం చేకూర్చాలని గతంలో రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి పెద్ద ఎత్తున రైతులను హింస పెట్టిన సంఘటనను ఇంకా మర్చిపోకముందే మరొక్కసారి రైతులను వేధించే పని పెట్టుకుని యూరియా సరఫరాలో ఆలస్యం చేస్తున్నారు.దానితోపాటు అన్ని రాష్ట్రాలు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు వాళ్ల వాళ్ల పరిధిలోని రైతులకు యూరియాను సరఫరా చేయాల్సింది పోయి నిర్లక్ష్యం వహిస్తుండడం వల్ల రైతులు అనేక వేదన పడుతున్నారన్నారు.రాష్ట్రాల పరిధిలో యూరియా సిద్ధపరుస్తున్న గోదాంలలో తయారవుతున్న యూరియా బస్తాలు తూకానికి తగ్గింపులో యూరియా నింపి బస్తాలుగా తయారు చేసి రైతులకు సప్లై చేస్తున్నారన్నారు. పేద రైతుల పరిస్థితి చెప్పడానికి వీలు లేదన్నారు. నాసిరకం యూరియాను తయారు చేస్తూ అలాంటి జవాబుదారితనానికి పాల్పడుతున్న యూరియా సబ్ గోదాములపై చర్యలు చేపట్టాలన్నారు.సకాలంలో యూరియా అందక రైతులు బ్లాకులో కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.రైతంగంపై రైతు సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తేలిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వాలైన

- మిగతా 2లో..

## చల్లని తల్లి చల్లాగా వర్ధిల్లాలి

కొండా కుటుంబం పేద ప్రజలకు పెద్దదిక్కు

దిక్కులేని వాళ్లంటే కొండా కుటుంబానికి అమితమైన ప్రేమ

సేవ చేయాలనే మనస్తత్వం కొండా దంపతుల్లో కొండంత

కలదు,చిరునవ్వుతో సమాజాన్ని బాగుపరుస్తున్నారు

తల్లి నీ ప్రజాసేవలు పదికాలాలపాటు వర్ధిల్లాలి

జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకోవడంలో మీకు మీరే సాటి

మనసారా ప్రజాసేవను ఆస్వాదిస్తున్న
మహిళా మంత్రి నీకు సలాం

ప్రజల తలరాతలు మార్చే శక్తి కలిగిన మనసున్న
మహారాణివి మీరే

నీ జన్మదిన సేవలు జన్మజన్మల గుర్తుండి పోవాలి

ప్రజాసేవలో పరిపక్వత చూపుతున్న సంపూర్ణ మహిళగా నీ
చల్లని ప్రజాసేవలో ప్రజలంతా సేద తీరుతున్నారు.

కలకాలం కొలిచేలా మీ నాయకత్వం బలపడాలి

బాపు సహాయం అమ్మ సేవ కొండా దంపతుల విశ్వాసం

ప్రజాసేవలో తిరుగులేని సాహసం :
జూనియర్ బరిగెల శివ (ఐనవోలు)

2






## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం

రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం

తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి



2

## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి

అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

7



## ఆదివాసుల ఆణిముత్యం మంత్రి సీతక్కకు అభివందనం

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థ మొండి ధైర్యాన్నిఅంబేద్కర్ ఆశయం పట్టుకున్న గౌరవాన్ని మనస్ఫూర్తిగా అభినందించిన మంత్రి సీతక్క

రాజకీయ నాయకులైన పత్రిక యజమానులైన సమాజ సేవకులు

వృత్తి పట్ల భావజాలాలే వ్యక్తిత్వాన్ని బలపరుస్తాయి

చిన్న వయసులో జై భీమ్ పత్రిక,టీవీ స్థాపించడం అభినందనీయం

మహారాణి సేవలకు మాతృమూర్తిరాలు మంత్రి సీతక్క

మంత్రివర్యులు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన విశిష్ట ఘట్టం

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# యూరియా అందక రైతులు గోసడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

రైతులను ఆదుకోవాలని అన్నారు.అన్ని కార్యక్రమాలకు ముందు చూపుతో ప్రణాళికలు సిద్ధం చేసుకునే ప్రభుత్వాలు రైతు పండించే పంటకు మాత్రం యూరియా సరఫరా చేయాలని ముందుచూపు ప్రణాళికలను ఎందుకు సిద్ధపరచుకోలేదో ప్రభుత్వాల దగ్గర జవాబుదారితనం లేదన్నారు.యూరియా సరఫరా విషయాలలో ముందే అంచనాలు వేసుకుని సిద్ధపాటు చేయాల్సింది పోయి సరైన సమయంలో చేతులెత్తేస్తే ఎలా అని సూటిగా ప్రశ్నించారు.దళారీ వ్యవస్థ ప్రైవేట్ వ్యవస్థ బ్లాక్ బంధ వ్యవస్థ యథేచ్ఛగా కొనసాగించబడుతూ చివరకు రైతులపై కూడా వ్యాపారం చేసే దుస్థితికి యూరియా ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు ,వ్యాపారవేత్తలు ప్రయత్నిస్తున్నారు అంటే రైతుల గోస మామూలుగా తాకదన్నారు.రైతంగంపై ప్రభుత్వాలకు అనునిత్యం అమితమైన ప్రేమానురాగాలు ఉండాలన్నారు.చెరువులన్నీ నిండిపోయి మత్తడవుతున్నాయని వాటి వల్ల వంటలు ఆరంభంలోనే మునిగిపోయి వర్షాకాలం పంట ప్రారంభంలోనే అధిక దెబ్బతింటున్నాయన్నారు.రైతులకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వాలు దూరదర్శిని ప్రదర్శించడం లేదన్నారు.అన్నిటికన్నా ప్రధానమైన విషయం రైతులు అభివృద్ధి చెందాలన్నారు.2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ ఫైలుపై మొదటి సంతకం చేసి రైతు బాంధవుడు అయ్యారన్నారు.మనసుంటే మార్గం ఉంటుందని 20 సంవత్సరాల కిందటే వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసి నిరూపించాడన్నారు.తగనంతరం మాజీ సీఎం కేసీఆర్ రైతులకు స్థాయికి మించి సహాయపడ్డారన్నారు.ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేసి రైతు బాంధవుడుగా వెలుగొందుతున్నారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుతం ముఖ్యమంత్రి రైతులను ఆదుకునే పనిలో నిమగ్నమై ఉంటున్నప్పటికిని కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుండడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సకాలంలో యూరియా అందక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా మూడు పూటల భోజనం చేస్తున్నారంటే అది రైతు పుణ్యమే అన్నారు.రేషన్ సరుకులలో ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తుండడం రైతులు పండించిన పంటల పుణ్యమే అన్నారు.రైతులు కష్టపడి పండిస్తే తప్ప ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా వ్యవసాయ రంగాన్ని పాఠిష్టపరచలేదన్నారు.దేశం మొత్తంలో శ్రమకు తగ్గ ఫలితాన్ని ఆశించని ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం రైతేనన్నారు.ఆశించిన ఫలితాలు రాక నిజాయితీగా కష్టపడ్డప్పటికీ పంటలు నష్టపోవడంతో రైతులు బలవన్మరణాలకు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు తప్ప ప్రభుత్వాలను నిందించడం లేదన్నారు.రైతు సంక్షేమం కోసం రైతాంగం బలోపేతం కోసం రాజు లాగా కష్టపడి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.పంటలు నష్టం జరుగుతున్న ప్రాణాలు తీసుకుంటున్నారు గాని పైస రాబడిని ఆశించడం లేదన్నారు.చివరకు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోయినప్పటికిని మనోవేదన చెందుతున్నారే తప్ప మనోధైర్యం కోల్పోవడం లేదన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ప్రధాన సమస్య తీవ్రమైన వర్షాపాతంతో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు.ఆదిలోనే అనేక ఇబ్బందులు పడుతూ వారి ధాన్యాన్ని పండించడానికి కఠోరంగా శ్రమిస్తున్న రైతులకు కావలసినంత యూరియాను అందించి ప్రభుత్వాలు కచ్చితంగా ఆదుకోవాలని అన్నారు.కేంద్రమే ఇవ్వాలి రైతుల పంటలు పండించాలి అంటే ఇప్పట్లో జరుగని పననన్నారు. ఒడ్డులపై కూర్చుండి సద్దన్నాన్ని తింటూ నాట్లు వేసుకుంటూ చిరునవ్వుతో పంటను పండించడానికి ప్రాణహాణి వాయువును సైతం లెక్కచేయని రైతాంగానికి భారతదేశం ఎంతో రుణపడి ఉందన్నారు.అన్ని శాసించినోడే గొప్ప అనుకుంటే శాశించినోనికి సైతం మూడు పూటల భోజనం పెట్టే రైతు ఎంత గొప్పడో ఒక్కసారిగా ఆలోచించాలన్నారు.మంత్రులంతా పల్లె బాటలు పట్టి రైతులకు దగ్గరుండి యూరియాను సరఫరా చేయించి ఆదుకోవాలనన్నారు.లేని పక్షంలో పంటలను పండించుకునే అవకాశాలు కోల్పోయి రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందన్నారు.కొట్టుకొస్తున్న వర్షాలకు మత్తడవుతున్న పొలాలను చూసి చిన్న పోతున్న రైతులను రాజకీయ నాయకులు వ్యవసాయ అధికారులు తక్షణమే ఆదుకోవాలన్నారు.ఇలాగే రైతులను వేధిస్తూ యూరియా రిలీజ్ చేయకుండా రైతులకు అన్యాయం చేసినట్లయితే ప్రభుత్వాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు.సన్నకారు రైతులకు పేద రైతులకు పంటలు పండించుకోవడానికి ప్రభుత్వాలు ఆర్థికంగా సహాయపడాలన్నారు.రైతులు రుణాల రూపంలో లోన్లు పొందుకొనుటకు ప్రభుత్వాలు అన్ని బ్యాంకులను రైతులకు సహాయపడే విధంగా ఆయత్త పరుస్తూ లోన్లు మంజూరు చేసే విధంగా బ్యాంకులను అజ్ఞాపించాలన్నారు.రైతుకు చేసిన మేలు రాజ్యానికి చేసిన గొప్పతన మని అభివర్ణించారు.కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిపై అన్ని రాష్ట్రాలు తిరగబడి కొట్లాడైనా రైతులకు యూరియా సరఫరా చేసే విధంగా కేంద్రం యూరియా రిలీజ్ చేయునట్లు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. మొద్దు బారిన ప్రభుత్వాలు రైతులను నమ్మించి మోసం చేస్తూ వంచిస్తున్నాయన్నారు.రైతుపై రైతు సంక్షేమంపై రైతాంగంపై విశ్వాసం కనపరచిన ప్రభుత్వాలు రైతులను సకాలంలో ఆదుకుంటాయన్నారు.అన్ని జిల్లాల కలెక్టర్లు అన్ని జిల్లాల పోలీస్ అధికారులు అన్ని జిల్లాల ప్రజాప్రతినిధులు......మంత్రులు....రైతు బాట పట్టి రైతులకు మేలు చేయాలన్నారు.

# చల్లని తల్లి చల్లాగా వర్ధిల్లాలి

**కొండా కుటుంబం పేద ప్రజలకు పెద్దదిక్కు**
**దిక్కులేని వాళ్లంటే కొండా కుటుంబానికి అమితమైన ప్రేమ**
**సేవ చేయాలనే మనస్తత్వం కొండా దంపతుల్లో కొండంత కలదు,చిరునవ్వుతో సమాజాన్ని బాగుపరుస్తున్నారు**
**తల్లి నీ ప్రజాసేవలు పదికాలాలపాటు వర్ధిల్లాలి**
**జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకోవడంలో మీకు మీరే సాటి**
**మనసారా ప్రజాసేవను ఆస్వాదిస్తున్న మహిళా మంత్రి నీకు సలాం**
**ప్రజల తలరాతలు మార్చే శక్తి కలిగిన మనసున్న మహారాణివి మీరే**
**నీ జన్మదిన సేవలు జన్మజన్మల గుర్తిండి పోవాలి**
**ప్రజాసేవలో పరిపక్వత చూపుతున్న సంపూర్ణ మహిళగా నీ చల్లని ప్రజాసేవలో ప్రజలంతా సేద తీరుతున్నారు.**
**కలకాలం కొలిచేలా మీ నాయకత్వం బలపడాలి**
**బాపు సహాయం అమ్మ సేవ కొండా దంపతుల విశ్వాసం ప్రజాసేవలో తిరుగులేని సాహసం**
**జూనియర్ బరిగెల శివ (ఐనవోలు)**

హనుమకొండ, (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో భక్తులు పూజారులు ఆలయ అధికారులు మంత్రి సురేఖ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో అలుపెరుగని అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజా ఆశీర్వాదాన్ని పొందుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా కొండా యువసేన వర్గీయులు కొండా దంపతుల అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి వృద్ధులకు పేదలకు అనాధలకు అన్నదానాలు చీరల పంపిణీలు పలు రకాల కార్యక్రమాలు చేపట్టినారు.ప్రజాసేవలో దూకుడు ప్రదర్శించే మహిళా మంత్రిగా కొండా సురేఖకు ప్రత్యేకమైన పేరు ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావించాలి.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను రెప్పపాటులో పరిష్కరించడంలో రాజకీయ సమర్థవంతురాలైన మహిళా మంత్రిగా ఎనలేని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారు.భక్తిశ్రద్ధలను పాటించడంలో మంత్రి సురేఖ తనకు తానే సాటి తనకు ఎవరూ లేరు పోటీ అనే విధంగా దైవభక్తిని ప్రదర్శించగలరు.దేవాలయాలను అభివృద్ధి పరుస్తుండడంతో పాటు ఆలయ నిర్మాణాలను వేగవంతం చేస్తూ వన్యప్రాణులను రక్షి స్తుండడంతో పాటు అడవులను ఆదివాసుల భూములను పరిరక్షించడంలో మంత్రి సురేఖ తనదైన శైలిలో ఘాటు వైఖరిని ప్రదర్శిస్తుండడమే కాకుండా రాష్ట్ర ప్రజల యోగక్షేమాల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ప్రజా సంక్షేమమే తన సంక్షేమంగా భావిస్తూ పేద ప్రజలను ఆదుకోవడంలో శక్తిని మించిన సేవ చేస్తుండడం కొండా సురేఖతో పాటు తన భర్తయైనా కొండా మురళి ఒకరిని మించి మరొకరు సేవలు చేసే గుణం కలవారని 40 సంవత్సరాలుగా రాజకీయాలను వెన్నంటి ఉంటూ ప్రజా యోగక్షేమాలను కంటికి రెప్పలా చూస్తున్నారు.సేవా గుణం కలిగిన అతి తక్కువ మంది రాజకీయ నాయకులలో కొండా దంపతులు కొండా కుటుంబం ప్రాప్రదమైన స్థానాన్ని కైవసం చేసుకోగలరు.సీఎం రేవంత్ రెడ్డి కొండా దంపతులపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవాదాయ శాఖకు వన్నె తెచ్చి పెడుతూ ప్రజాసేవకు కీర్తి తెచ్చి పెడుతూ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు.ప్రజా సేవకు ప్రాణం ధారపోయగల ప్రధాన నేతలుగా వెలుగొందుతూ రాజకీయ ప్రత్యర్థులకు రాజకీయ విరోధులకు ఏమాత్రం తగ్గకుండా వాళ్లు కొనసాగిస్తున్న ప్రజాసేవతోనే సమాధానం చెబుతూ భేష్ అనిపించుకుంటున్నారు.నేటి రాజకీయాలు తలుచుకుంటేనే ఇబ్బందికరమైన వాతావరణం గుర్తుకు వస్తున్న సందర్భాల్లో కాలానుకూలంగా అనుకూలమైన సమయంలోనైనా ప్రతికూలమైన సమయంలోనైనా పదవులు ఉన్న పదవులు లేకపోయినా కొండా అంటేనే ప్రజలు.... ప్రజలు అంటేనే కొండా అనే విధంగా కొండా దంపతుల పేరును ప్రజాసేవకు మారుపేరుగా మార్కు చూపిస్తూ మార్పును తెప్పిస్తూ ప్రజా రాజకీయాలను ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్నారు.ప్రజాసేవలో ఎక్కడ తగ్గని కొండా దంపతులు రాజకీయ సాఫల్యవంతులుగా వెలుగొందుతుండడం తెలుగు రాష్ట్రాల ప్రజలు చేసుకున్న పుణ్యమని చెప్పుకోవాలి.నాడు నేడు ఎప్పుడైనా ఒకే రకమైన సిద్ధాంతాలను ఒకే రకమైన భావజాలాలను ఒకే రకమైన ప్రజాసేవను ఒకే రకమైన వ్యక్తిగత జీవిత స్వభావాన్ని ప్రజలకు అంకితం చేసిన కొండ దంపతులు ప్రజల కోసమే పుట్టినట్టుగా ప్రజాసేవలోనే జీవిస్తున్నట్లుగా పేద ప్రజలకు అంకితం చేయబడే విధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు శుభ సందర్భంగా రాష్ట్ర పేద ప్రజల సేవకు అంకితం ఇస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఎవ్వరికీ అందని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని గర్వంగా భావిస్తున్నాం.మీ శ్రేయోభిలాషి జూనియర్ బరిగెల శివ జై పత్రిక భీమ్(ఐనవోలు).

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

**పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం**
**రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం**
**తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి**

హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):

పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల ఆణిముత్యం మంత్రి సీతక్కకు అభివందనం

**మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థ మొండి ధైర్యాన్నిఅంబేద్కర్ ఆశయం పట్టుకున్న గౌరవాన్ని మనస్ఫూర్తిగా అభినందించిన మంత్రి సీతక్క**
**రాజకీయ నాయకులైన పత్రిక యజమానులైన సమాజ సేవకులు వృత్తి పట్ల భావజాలాలే వ్యక్తిత్వాన్ని బలపరుస్తాయి**
**చిన్న వయసులో జై భీమ్ పత్రిక,టీవీ స్థాపించడం అభినందనీయం**
**మహారాణి సేవలకు మాతృమూర్తిరాలు మంత్రి సీతక్క**
**మంత్రివర్యులు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన విశిష్ట ఘట్టం**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ఒకరు ఆదివాసుల ఆణిముత్యం మంత్రి సీతక్క మరోకరు అణగారిన వర్గాల ఆణిముత్యం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలుసుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది.30 ఏళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలను ప్రజాసేవకు అంకితం చేస్తూ ఆదివాసి బిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి నేడు తెలంగాణ మహిళా మంత్రిగా ప్రజాసేవలో చెరగని ముద్రను వేసుకుంటున్న మంత్రి సీతక్క. మరొకరు అంబేద్కర్ ఆశయమే ఊపిరిగా భావిస్తూ పత్రికారంగాన్ని ఏర్పర్చుకొని జర్నలిజం అనే వృత్తికి జబర్దస్తీదారునిగా జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసం ఎంతటి స్థాయికి వెళ్ళైనా తన ప్రత్యేక కథనాలతో తన వ్యాసాలతో తెలంగాణ ప్రజలకు అత్యంత చేరువవుతున్న జైబీమ్ సంస్థల యజమాని డాక్టర్ బరిగెల శివ.మంగళవారం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ అత్యానంద భరితులై ఆనందాన్ని వ్యక్తపరిచారు.మంత్రి సీతక్క జీవన విధానానికి ఎంతో గర్వపడాలని సీతక్క విశిష్టతను కొనియాడారు. హైదరాబాదులో మంత్రి సీతక్కను కలిసి గౌరవ సూచకంగా మొక్కను అందజేయడం ఈ సమావేశాన్ని మరింత అర్థవంతం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాకారం కావాలంటే సమాజంలో సమూల మార్పు అవసరం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జై భీమ్ సంస్థలు మరింత కృషి చేస్తూ, సమానత్వం న్యాయం స్వాభిమానంపై ఆధారపడి బలమైన కార్యక్రమాలను అమలు చేస్తాయి. సమాజంలో ప్రతి ఒక్కరి హక్కులు పరిరక్షించబడేలా పోరాటం కొనసాగుతుంది" అని తెలిపారు. మంత్రివర్యులు సీతక్క డాక్టర్ బరిగెల శివ సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ 'సమాజంలో సమానత్వం, న్యాయం, సమాన హక్కులు స్థాపన కోసం జై భీమ్ సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయం. అణగారిన వర్గాలకు అండగా నిలిచి, వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుంది" అని హామీ ఇచ్చారు.ఈ భేటీతో జై భీమ్ సంస్థల భవిష్యత్ కార్యాచరణలకు మరింత ఆత్మవిశ్వాసం, ప్రేరణ లభించగా, ప్రజలలో కూడా విశ్వాసాన్ని నింపింది. ఈ సమావేశం అంబేద్కర్ మార్గదర్శకత్వంలో నడిచే సామాజిక ఉద్యమానికి మరో చరిత్రాత్మక మైలురాయిగా నిలిచింది.

# ఘనంగా మంత్రి కొండా సురేఖమురళీధర్ రావు పుట్టినరోజు వేడుకలు



ఐనవోలు, (జై భీమ్ న్యూస్)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధిప్రియతమ నాయకురాలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐనవోలులో కనుకదుర్గ వృద్ధ ఆశ్రమం లో వస్త్రలు (చీరలు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంటెస్టెంట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ,మాజీ ఎంపిటిసి మహమ్మద్ పాషా,మాజీ ఎంపిటిసి కొత్తూరి కల్పన మధుకర్,సింగారపు రాజు,అద్దంకి రమేష్,చింత అశోక్, బరిగెల నాగరాజు, పల్లకొండ కుమారస్వామి, నీరటి కుమారస్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

**తోణమే యూరియా కోటా విడుదల చేయండి**
**కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి**

హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్) :

తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# సంపాదకీయం

## కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.


## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

**లండన్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం**
**నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం**
**కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం**
**కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే**
**కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

**శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు**
**వ్యవసాయశాఖమంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్) :**

కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పొలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ-లో పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

హైదరాబాద్ : నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది.

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

**ఆరువేల విద్యార్థి వీసాల రద్దు**

**వాషింగ్టన్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు- సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి‘ అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్ధదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు- తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

**కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత**

**కాంగో,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు- సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు- నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ

ముంబయి : 17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఇందిరమ్మ లబ్ధిదారులకు అందుబాటులో నాణ్యమైన ఇసుక

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వ సాండ్ బజార్ ఏర్పాటు**
**ఉనికిచర్ల సమీపంలో సాండ్ బజార్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జై భీమ్ న్యూస్ హన్మకొండ





ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం టిజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి,తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాండ్ డంప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సాండ్ బజార్ లో ఎప్పటికప్పుడు వినియోగదారులకు సరిపడా ఇసుకను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఇసుకను ఆన్ లైన్ లో బుక్ చేసుకోవడం అందరికీ రాదని, బుక్ చేసుకోకుండా వచ్చిన వారికీ సిబ్బందే ఆన్ లైన్ లో బుక్ చేసి ఇసుకను అందించాలని అన్నారు. ఇసుక కోసం వచ్చే వారికీ సిబ్బంది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 1200 కాకుండా 1000 రూపాయలకే టన్ను ఇసుక అందించాలని జిల్లా కలెక్టర్ ని, టిజీఎండిసి అధికారులను కోరారు. పేద ప్రజలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 70నుండి 8వేల రూపాయలు కేవలం కోసమే ఖర్చు చేయాల్సి వస్తుందని కావున వారికీ కొంత ఆర్థిక భారం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నందున గ్రామాల్లో ఇసుక అవసరాలను గుర్తించి గ్రామాల వద్దకే ఇసుక తీసుకెళ్లడానికి మార్గాలను చూడాలని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేయాలనే దృక్పథంతో అధికారులు పని చేయాలనీ అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 80 శాతం ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు. ఇది ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధికం అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉత్సాహంగా ఉన్నారని వారికీ కొంత ప్రోత్సాహం అందిస్తే త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, టిజీఎండిసి అధికారులు, తహసీల్దార్, ఎంపీడివో, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సర్కార్... రైతు ద్రోహి

జై భీమ్ న్యూస్ న్యూఢిల్లీ

తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ సర్కారు రాజకీయ కుట్రలు చేస్తుంది. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలి. బీజేపీ సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు మా ఆందోళన కొనసాగిస్తాం. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం యూరియా కేటాయించాలంటూ ఢిల్లీలో ధర్నా చేస్తున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య..తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ.. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆందోళన చేపట్టారు. 'మా వాటా – మాకు ఇవ్వండి – తెలంగాణ రైతుల్ని కాపాడండి' అని రాసి ఉన్న ప్లకార్డు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.... తన అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించకుండా రైతుల్లో అయోమయం సృష్టిస్తుందని తద్వారా రాష్ట్ర సర్కర్ ను బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతుందని వరంగల్ ఎంపీ ఆరోపించారు. తాము తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని, కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలని అడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయిస్తే.. కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సిన వాటా కన్నా తక్కువగా యూరియా సరఫరా చేసి...రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరి వారంలో కేంద్రమంత్రి నడ్డాను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కలిసి జులైలోనే మొత్తం యూరియాను కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోని బీజేపీ.. రైతు ద్రోహి




అని ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు, ఎంపీలకు కనిపించడం లేదా? అని ఎంపీ మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు వరకు యూరియా కోసం మకరద్వార్ ముందు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి








జై భీమ్ న్యూస్ వరంగల్

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ మేనేజ్మెంట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు, యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూనియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్..**

రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలసిన క్రైమ్స్ డీసీపీ



జై భీమ్ న్యూస్ హన్మకొండ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం నూతన డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో పాటు పెండింగ్ కేసుల్లో పట్టుకొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నూతన డీసీపీకి పలు సూచనలు చేశారు.

# భూభారతి దరకాస్తులను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





జై భీమ్ న్యూస్ హన్మకొండ

ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ హనుమకొండ: భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరిం చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల రికార్డులను తనిఖీ చేశారు. మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించిన సదస్సులలో భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైన్స్ కాంగ్రెస్‌లో అందర్నీ ఆకర్షించిన సేరికల్చర్ విభాగ కౌంటర్

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో మూడు రోజుల (ఆగష్టు 19 %– % 21) తెలంగాణా సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా నిర్వహించిన “సెరికల్చర్ విభాగ కౌంటర్” భారీ ఆకర్షణగా నిలిచింది. డాక్టర్ కే. సుజాత విభాగ విశిష్టతలను వివరిస్తూ, “మల్బెర్రీ, నాన్ మల్బెర్రీ గూడిపట్టుచీలుకలపై బోధన, పెంపకం, పరిశోధన నిర్వహించేది కాకతీయ యూనివర్సిటీ మాత్రమే అని వెల్లడించారు. పట్టు ఉత్పత్తులు, పట్టు పురుగుల పెంపకం, మల్బరీ తోటల ప్రాముఖ్యతను విశదీకరించారు. ఈ రంగంలో పెరుగుతున్న అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, అలాగే గృహ అవసరాలకు సంబంధించి ఉన్న అవకాశాలపై కూడా స్పష్టమైన వివరాలు అందించారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV



# వైభవంగా అట్టహాసంగా తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025 ప్రారంభం












**జై భీమ్ న్యూస్ కె.యూ క్యాంపస్**

తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఆగష్టు 19 నుంచి 21 మధ్య, కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబిలీ ఉత్సవాలకు గుర్తుగా కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సంయుక్త నిర్వహణలో ప్రారంభిస్తునట్టు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ - 2025 చైర్మన్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి వెల్లడించారు, "సంక్షేమమే, సేవ" సైన్సు లక్ష్యం కావాలి అన్నారు, యువత ఆ దీశాగా అడుగువేయాలి అని తన అద్యక్ష ఉపన్యాసం లో తెలిపారు, క్వాంటం ఫిజిక్స్, ఎన్విరాన్మెంట్, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ నూతన శాస్త్ర, సాంకేతిక రంగాలలో అడుగిడుతున్నాం, వికసిత్ భారత్ 2047 దీశగా, తెలంగాణా రైజింగ్ దీశాగా కదులుతున్నాం అన్నారు, విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ కలయిక అవసరం అన్నారు, గౌరవ అతిధులు గా హాజరైన తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యం ద్వారా సాధికరంతా సాదిస్తారని, మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అనేది నేటి ప్రత్యేకత అన్నారు, భారతీయ యువత విద్య, వైజ్ఞానిక పరంగా ప్రపంచానికి పోటి ఇస్తుంది అన్నారు, సైన్సు అనేది ఒక క్రమబద్దమైన అధ్యయనం, టెక్నాలజీ తో అప్లికేషను తద్వార రుపాంతికరణ అన్నారు, నాగరికత మొదటి నుంచి తరం తరం లో గొప్ప మార్పులు, వివిధ శతబద్దలలో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్నారు, 17 వ, 18 వ, 19 వ శతాబ్దల లో వచ్చిన మార్పులు 20 వ శాతబ్దం లో డిజిటల్ విప్లవం లో ఉన్నాము అన్నారు, దేశ యువ జనభా 60 శాతం మన గర్వకారణం అన్నారు, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సు అద్యక్షులు ఆచార్య fk.మోహనరావు మాట్లాడుతూ సామజిక పరివర్తనకు సైన్సు ఒక సాధనం అన్నారు, భారతదేశం సైన్సుకు కట్టుబడి ఉంది అని అన్నారు, స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జీవన ప్రమాణం, అక్షరాస్యత పెరిగింది అన్నారు, విద్యార్థులు క్రిటికల్ థింకింగ్ నైపుణ్యం కలిగి ఉండాలి అన్నారు, మన రక్షణ వ్యవస్థ చాల బలియమైనది అని ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి తెలిసింది అన్నారు, కోవిడ్ తో మన శాస్త పరిజ్ఞానం ను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచానికి తలమానికం అయ్యింది అన్నారు, తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు ఆవిర్భావం, ఆంధ్రప్రదేశ్ అకాడమీ అఫ్ సైన్సు నుంచి వచ్చింది అని గొప్ప గొప్ప వ్యక్తులు దీని సారథ్యం వహించారు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం 50 సంవత్సరాలలో అడిగిదితుంది అని చాల గొప్ప గొప్ప వ్యక్తులు ను ఈ యూనివర్సిటీ అందించింది, ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి.నరసింహ రావు పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు, తాను కుడా ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అని గుర్తు చేసారు, ముఖ్య అతిది డి.ఆర్.డి.ఓ పూర్వపు చైర్మన్, భారత ప్రభుత్వ మినిస్ట్రీ అఫ్ డిఫ్ఫెన్సు సైంటిఫిక్ అడ్వైసర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ "ఇన్నోవేటివ్ స్కిల్స్ ఫర్ ఎంపవర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ యంగ్ ఇండియా" థీమ్ తో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం అభినందనీయం. ఎక్కువ మంది విద్యార్థులు, యువత ఆవిష్కరణలు భారత్ దేశానికి ఆదర్శం. 4.34 కోట్ల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ అన్నారు, భారతీయ యువత ఎక్కువ మంది ప్రపంచం వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు అన్నారు, వేల ఇంజనీరింగ్ విద్యాసంస్థలు రాష్ట్రంలో ఉన్నాయి. 1.5 మిలియన్ మంది దేశం నుండి ఇంజనీ రింగ్ పూర్తి చేస్తున్నారు. 90 శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు, 2016 లో కేవలం 458 స్టార్ట్ అప్స్ ఉన్నాయి. ప్రస్తుతం 1.75 మిలియన్ స్టార్ట్ అప్స్ వచాయి. ఆవిష్కరణలు ప్రస్తుత స్థితిని మారుస్తున్నాయి ఇది విప్లవాత్మక మార్పు అన్నారు, గ్రామీణ నేపథ్యం, కుటుంబ నేపథ్యం అనేది ముఖ్యం కాదు ఆలోచన సరళి ముఖ్యం అన్నారు, యువత మైండ్ సెట్ ప్రస్తుతం మారాల్సిన అవసరం ఉంది. నా ఆవిష్కరణ ఈ దేశానికి ఉపయోగపడేలా వుండాలి అనే మైండ్ సెట్ రావాలి అన్నారు, ప్రపంచ సాంకేతికతో పోటీ పడే మనస్తత్వం, ఆవిష్కరణలో కొత్తదనం, ఏ.ఐ. ఏం.ఎల్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ లాంటి ఏరియాలు అధ్య యనం, పరిశోధనకు యువతలో రావాలి అన్నారు, ప్రపంచానికి భారత్ అవసరం ఉంది అన్నారు, తెలంగాణా రాష్ట్రం లో కాకతియు ల పెరు తో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం గొప్ప గొప్ప వ్యక్తులను అందించింది అని, యూనివర్సిటీ కి రావటం చాల ఆనందం గా ఉంది అన్నారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు, సహక రించిన సంస్థల కు కృత్ఙతలు తెలిపారు, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి. వెంక ట్రామరెడ్డి మాట్లడుతూ ఇన్నోవేటివ్ స్కిల్స్ అండ్ ఎంపవ ర్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్మేషన్ యంగ్ ఇండి యా పై నిర్వహించటం, దానికి తగ్గట్టుగా విశ్వవిద్యా లయం లో ఏర్పాట్లు చేసినట్టు, వివిధ సెమినార్ హాల్ లలో దీమటిక్ సెషన్, ప్లీనరీ సెషన్ లు, పాటశాల విద్యార్థులు తో శాస్త్రవేత్తల ముఖాముఖీ, పాటశాల సైన్సు టీచర్ ల తో సమావేశం, ఎగ్జిబిషన్ లు నిర్వహిస్తాం అన్నా రు, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య ఎస్. సత్యనారాయణ, ట్రెజరర్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి వందన సమర్పణ గావించారు, ఈ కార్యక్రమం లో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ తో పాటు తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు ఫెలో లు, పాలకమండలి సభ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అతిధులు చే తెలంగాణా సైన్సు కాంగ్రెస్ అబస్ట్రాక్ట్స్ ను విడుదల చేసారు, అదే విధంగా తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సు సహకారం తో అల్ ఇండియా రేడియో విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ "భారతదేశం లో తోలి వనితా వైద్యులు" పుస్తకాన్ని, కాకతీయ విశ్వవిద్యాలయ జియాలజి విభాగ పూర్వపు విద్యార్థి ఎ.జి.ఎస్. రెడ్డి రచించిన "ది రీసెర్చర్స్ కంపాస్ (ది రీసెర్చెర్స్ కంపస్) పుస్తకాన్ని ఆవిష్కరించారు,

# టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి

**జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి మండలంలోని బైరంపల్లి గ్రామం నందు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు టైలరింగ్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించడం కొరకు ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి డైరెక్టర్ సిస్టర్ సహాయ ఆధ్వర్యంలో, మండల కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. కుట్టు శిక్షణ కేంద్రాన్ని మూడు నెలల శిబిరాన్ని ప్రారంభ ఉపన్యాసం చేస్తూ టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే అన్నారు. గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ సహకారంతో దీనిని ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన మహిళలను ఉద్దేశించి తాను మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో టెక్స్టైల్స్ వస్త్ర పరిశ్రమ అనేది ప్రాముఖ్యంగా అభివృద్ధి చెందుతుందని మరియు అందరికీ వ్యాపారానికి అనుగుణంగా అందుబాటులో ఉందని కావున మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించడం వలన టెక్స్టైల్స్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా లభిస్తాయని కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని




హాజరైన మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ నేర నిరోధక విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నైపుణ్య శిక్షణలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో మానవ మరియు బాలల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతున్నందున ప్రజలందరూ మహిళలు స్త్రీలు అప్రమత్తమై అవగాహన కలిగి జీవించాలని కోరారు. అలాగే సైబర్ క్రైమ్ నేరాల పట్ల మానవ జీవితంలో నేరాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మహిళలకు ఉందని చెప్పారు. మహిళలకు స్వయం సాధికార సాధించాలంటే స్వయంకృషితో అభివృద్ధి చెందాలని సూచించారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ హనుమకొండ సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు పేదరికాన్ని ఎదుర్కోవడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ వారిలో ఎంతో ఆత్మస్థైర్యాన్ని అందించడమే కాకుండా ఆర్థిక పురోగతికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ఫీల్డ్ కో ఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్ ట్రైనర్ ఝాన్సీ, ఎఫ్ ఎం ఎం అజయ్ కుమార్, రవి, కానిస్టేబుల్ రామారావు, గ్రామ మహిళలు కళ్యాణి, నాగలక్ష్మి ,వివో మమత, అంగన్వాడి టీచర్ సుధేష్ణ, దాదాపు 50 మంది నిరుపేద మహిళలు కౌమార బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం టైలరింగ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని డిఎల్ఎస్ఎ హనుమకొండ జిల్లా సెక్రెటరీ (జడ్జి) ప్రారంభించారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలువాలి





**జై భీమ్ న్యూస్ వరంగల్**

గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది. సోమవారం పరకాల పట్టణ కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల పట్టణ, పరకాల రూరల్ మండలం,నడికూడ, దామెర, ఆత్మకూరు మండల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి వారం గ్రామాలలో సమావేశాలు నిర్వహించాలని, గ్రామంలో ఉన్న రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. సమావేశంలో గత ప్రభుత్వ వైఫల్యాలు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాలన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, త్వరలోనే పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు.

## ఆరోగ్య మహిళా క్లినిక్ లను మహిళలు వినియోగించుకోవాలి

**డిఎంహెచ్ఓ అప్పయ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళలు ఆరోగ్య మహిళ క్లినిక్ లో లభించే సేవలను వినియోగించుకోవాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ అప్పయ్య సూచించారు. మంగళవారం ఆయన గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన మహిళలను వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యల గురించి వారికి అవగాహన కలిగించారు. ఎప్పుడు కూడా ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ నుండి ఎవరినైనా రెఫర్ చేసినప్పుడు తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సిన్ భద్రపరిచే విభాగమును, రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్ ను సి బి పి మిషన్ గురించి అడగగా దానిని పరకాలకు పంపించడం జరిగిందని తెలుపగా ఇక్కడ నిర్వహించే పరీక్షలు కాకుండా టీ హబ్కు పంపించేటువంటి నమూనాల రిపోర్టులను పేషెంట్లకు అందే విధంగా చూడాలన్నారు. పిహెచ్సి పరిధిలో జ్వర సర్వే, డ్రైడే, పాఠశాలల్లో అలాగే గ్రామాల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకుని సూచనలు చేయడం జరిగింది. వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయేందర్ రెడ్డి, ఈరోజు వీరనారాయణపురంలో డాక్టర్ సాహితీ వైద్య సిబ్బంది క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర సమర్పణ

**వేములవాడ,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని శ్రీ పార్వతి అమ్మవారి కోసం సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు- చీరను తయారు చేశారు. ఈ పట్టు- చీరను మంగళవారం నాడు ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయికి అందజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఇలా పార్వతి అమ్మవారికి పట్టు-చీరను సమర్పిస్తుంటానని నల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్కు తెలియజేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త రకం మందుల తయారీకి ఫార్మసీ కేంద్ర బిందువు







జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

ప్రాణాంతక వ్యాధులకు కొత్తరకం ఔషధాలు కనుక్కోబడాలి. దేశవ్యాప్తంగా సైంటిఫిక్ పరిజ్ఞానాన్ని మందుల తయారీ రూపంలో బలపరుస్తున్న ఫార్మసి విభాగం. ఫార్మసీ విద్యార్థులు ప్రాణాంతక వ్యాధులకు కొత్త రకం మందులు అన్వేషించాలి. కే.యూ ఫార్మసీ కళాశాలలో జరిగినటువంటి తెలంగాణ అకాడమీ సైన్స్ కాంగ్రెస్ మరియు కాకతీయ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన సెమినార్ చైర్మన్ గా ఆచార్య మంద సారంగపాణి, కో చైర్ పర్సన్ గా ఆచార్య సరూప, ఈ సెమినార్ కు ప్రముఖ శ్రీ వైద్య నిపుణురాలు ఆచార్య రమా సరళ దేవి, హెడ్ అఫ్ ద డిపార్ట్మెంట్ గైనకాలజి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ములుగు వాళ్ళు పి.సి.ఓ. డి. మరియు గర్భాశయ క్యాన్సర్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈమె మాట్లాడుతూ జంక్ ఫుడ్ ద్వారా,ఆండ్రోజన్ ఎక్కువగా ఉత్పత్తి కావడం వలన క్యాన్సర్ వస్తుందని అదేవిధంగా గర్భాశయ క్యాన్సర్ కు ముఖ్యంగా 17 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిళ్లు అయిన వారిలో హూమాన్ పాపిలో వైరస్ ఎక్కువగా సోకే అవకాశం ఉందని, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని విద్యార్థినీ విద్యార్థులు హెచ్.పి వైరస్ వ్యాక్సిన్ తీసుకుంటే ముందస్తుగా నివారించవచ్చు అని పేర్కొన్నారు. గార్డసిల్ 4, 9 అనే వ్యాక్సిన్ తీసుకుంటే హెచ్.పి వైరస్ ను రాకుండా చేయడం జరుగుతుందని దీని ద్వారా గర్భాశయంకు వచ్చే క్యాన్సర్ ముప్పును నివారించవచ్చని సూచించారు. మగపిల్లల్లో చీవింగ్ టొబాకో మరియు స్మోకింగ్ టొబాకో ద్వారా కూడా హెచ్.పి వైరస్ కు సోకే అవకాశం ఉందని దీని ద్వారా మగపిల్లల్లో కూడా ఓరల్, ఆనల్ క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉందని తెలిపారు. రెండో స్పీకర్ అయినటువంటి డాక్టర్ నాగారపు లింగయ్య ఐ.ఐ. సి.టి సీనియర్ సైంటిస్టు మాట్లాడుతూ ఇండియన్ ఫార్మ విజన్,ప్రభావము గురించి 2022 నుండి 2047 వాటి ప్రాముఖ్యతను గురించి క్షుణ్ణంగా వివరిస్తూ స్వాతంత్రం తర్వాత మన భారతదేశం ఎన్ని డ్రగ్స్ కనుగొన్నది, అది ఏ ఏ సంవత్సరంలో కనుగొన్నారో వివరించారు. అదే విధంగా గోమాత మూత్రం ద్వారా కూడా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కూడా నివారించవచ్చని తెలిపారు. ఇండియాలో క్యాన్సర్,టీ.బీకి, కొత్త మందులు తక్కువ ధరలో లభ్యమయ్యే విధంగా తయారు చేసే పద్ధతులను విద్యార్థిని విద్యార్థులు అన్వేషించాలని తెలిపారు. సెక్రటరీస్ సీనియర్ ప్రొఫెసర్ వై. నరసింహారెడ్డి, ఆచార్య సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య జనపరెడ్డి కృష్ణవేణి, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ (పి.ఎం.ఏ.వై.జి) ఇళ్ల భద్రతపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

జై భీమ్ న్యూస్ న్యూఢిల్లీ



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ కింద గ్రామాల్లో నిర్మించిన ఇళ్లలో భద్రతా సమస్యలు ఉన్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణం సరిగా లేకపోవడం, విద్యుత్ సమస్యలతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. 2021 నుండి ఇప్పటివరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో ఎన్ని ఇళ్లలో ఇటువంటి సమస్యలు వచ్చాయో రాష్ట్రాల వారీగా వివరాలు ఇవ్వాలని ఎంపీ డాక్టర్ కడియం కవ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్ల భద్రతపై ఎలాంటి చర్యలు చేపట్టారు వాటి వివరాలను కూడా తెలియజేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు. SPD\0J పథకం కింద లబ్ధిదారులకు 1.20 లక్షల నుండి 1.30 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి సహాయం ఇస్తున్నట్టు చెప్పారు. స్థానిక మేస్త్రీలతో ఇళ్లు కట్టించడానికి శిక్షణ ఇస్తున్నామని, ఫిర్యాదులు వస్తే 15 రోజుల్లో పరిష్కరించే విధానం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ "పీ.ఎం.ఏ.వై-జి పథకం వల్ల గ్రామీణ కుటుంబాలకు ప్రయోజనాలు ఉన్నప్పటికీ వారి భద్రతా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. బలహీన వర్గాల కుటుంబాలు ప్రమాదంలో పడకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఔషధ నిరోధకతను ప్రేరేపించే కొత్త జన్యు కారకాలను గుర్తించాలి

భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్




మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో 19 వ తేది ఉదయం ప్లేనరి సెషన్ నిర్వహించారు, ఈ ప్లేనరి సెషన్ లో హైదరాబాద్ సి.సి.ఎం.బి. డైరెక్టర్ డా. వినయ్ కే. నందుకూరి "టి.బి-మెకానిస్టిక్ ఇన్‌సైట్స్ ఇంటు హౌ ది కాజేటివ్ పాథోజెన్ సర్వైవ్స్ ఇన్ ది హెూస్ట్ (టీబీ మెకానిస్టిక్ ఇన్సైడ్స్ యింటో హౌ ది కాసటివ్ పాతోజెన్ సర్వైవ్స్ ఇన్ ది హెూస్ట్), అనే అంశంపై పవర్ పాయింట్ చేశారు. తన ప్రసంగంలో ఆయన క్షయ వ్యాదికి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్కులోసిస్ (ఎం.టీ.బి) లో ఔషధ నిరోధకత పెరుగుతున్నదీ, ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన సవాలుగా మారుతున్నదీ వివరించారు. ఎం. టీ.బి లో డి.ఎన్.ఏ రిపేర్ వ్యవస్థలో లోపం కలిగితే అది అధిక అనువర్తనశక్తిని (ఆడప్తబిలిటీ) పెంచుతుందని వివిధ పరిశోధనలు, స్టడీ లు చొప్పుతున్నాయి, దాని ద్వారా కొత్త ఔషధ లక్ష్యాలను గుర్తించవచ్చని చూపించామని తెలిపారు. ఇటీవల 2237 క్లినికల్ స్ట్రెయిన్‌లపై జీనోమ్-వైడ్ అసోసియేషన్ విశ్లేషణ చేసి, ఔషధ నిరోధకతను ప్రేరేపించే కొత్త జన్యు కారకాలను గుర్తించామని, ముఖ్యంగా డి.ఎన్.ఏ రిపేర్ జీన్స్‌లో ఉన్న వేరియంట్ మ్యూటేషన్లు వాటి పనితీరును దెబ్బతీసి, యాంటీబయాటిక్ లేదా హెూస్ట్ ఒత్తిడి పరిస్థితుల్లో బ్యాక్టీరియా ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తాయని ఆయన వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్‌లో క్షయ వ్యాధి నియంత్రణకు, కొత్త ఔషధాల అభివృద్ధికి కీలకంగా మారుతాయని డా. వినయ్ నందుకూరి గారు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమాన్ని ఆచార్య సి.హెచ్ మోహన్ రావు, సైన్సు డీన్ ఆచార్య జి. హనుమంత్ చైర్ పర్సన్ గా చేశారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులపై వీడియో కాన్ఫరెన్స్






జై భీమ్ న్యూస్, వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, వివిధ మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి గార్లు పాల్గొని భూభారతి దరఖాస్తుల పెండెన్సీపై సమీక్ష నిర్వహించడమైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ ల పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్ల వద్ద పెండింగి కేసుల వివరాలు మరియు పెండెన్సికి గల కారణాలపై సమీక్ష నిర్వహించి వారం రోజుల్లో భూభారతి దరఖాస్తుల పరిష్కారం ను పూర్తి చేయాలని, పరిష్కరించలేని దరఖాస్తుల వివరాల నివేదికలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ రికార్డుల భద్రత విషయంలో జాగ్రత్తలు వహించాల్సిందిగా సూచించారు. మండల తహసిల్దార్ల కార్యాలయాలలో విధిగా నిర్వహించవలసిన రిజిస్టర్లను తప్పనిసరి నిర్వహించడం పాటు బయోమెట్రిక్ అటెండెన్స్, పర్సనల్ రిజిస్టర్, రికార్డ్ మెయింటెనెన్స్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసీల్దారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెంట్స్ వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, వివిధ మండలాలు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## మంత్రి కొండా పుట్టినరోజున భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ ఈఓ రామల సునీత





వరంగల్ జై భీమ్ న్యూస్

తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ జన్మదినమును పురస్కరించుకొని దేవాలయములో కొండా సురేఖ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామల సునీత, పర్యవేక్షకులు క్రాంతికుమార్, దేవాలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయమును ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐ.ఏ.ఎస్. దంపతులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ దివాకరకి ఆలయ ఈఓ రామల సునీత ఘనస్వాతం పలికారు. పూజానంతరం కలెక్టర్ దంపతులకు భద్రకాళి శేషు అయ్య ఆధ్వర్యవమున అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు జి. క్రాంతి కుమార్ తదితరులున్నారు. మంగళవారం భద్రకాళీ నిత్యాన్నదానమునకు గంగుల శ్రీనివాస్ రెడ్డి-లక్ష్మీ దంపతులు రూ. 25,000=00 ఈఓ రామల సునీతకి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్ తదితరులున్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

**నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు**
**త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు**
**హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ**

**హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే-టె-÷-మంట్లు- రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

**ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి**
**అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్) :**

విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

## పెట్రో,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

**గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి**
**చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి**
**జిఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కెటిఆర్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జిఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు- మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూటీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు- సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్‌ఆర్‌సి సీరియస్

### నివేదిక సమర్పించాలని ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు19(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్ తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్‌ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

**న్యూఢిల్లీల్లీ,ఆగస్టు19(జై భీమ్ న్యూస్):**

వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



**వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రియతమ నాయకురాలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ -మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎన్ కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్ మరియు వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సి.కేం కళాశాల వద్ద లికేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేశారు.అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు కొండ సురేఖ -మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి,21,38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్, మంద సన్నీ, నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్, 20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల సాయి నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, మురుపట్ల సాయి , కొమ్ముల ప్రదీప్, పాషా, సర్వర్, సునీల్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి, రక్షణ వ్యవస్థలకు సాంకేతికత మూలం




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ (%యూజ%-2025)లో డి.ఆర్.డి.ఓ (%ణ=ఞా%) బెంగళూరు, ఎల్.ఆర్.డిఇ డైరెక్టర్ జి. విశ్వం "ఆర్ అండ్ డీ డిఫెన్స్ టెక్నాలజీస్, అపార్చునిటీస్ అండ్ ఛాలెంజెస్, ఏ 2047 పర్స్పెక్టివ్స్" అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. దేశ అభివృద్ధిలో రక్షణ సాంకేతికతల పాత్ర ఎంతో కీలకమని, రక్షణ రంగ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్. డి)పై ప్రభుత్వ పెట్టుబడులు, శాస్త్ర సాంకేతిక పురోగతి ఆధునిక రక్షణ అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. భారతదేశంలో రక్షణ పరిశోధనలో డి.ఆర్.డి.ఓ ఒకే ముఖ్యమైన ప్రభుత్వ సంస్థగా ఎన్నో దశాబ్దాలుగా పనిచేస్తూ, అకడెమియా, పరిశ్రమలు, పరిశోధనా సంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొందించిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైపర్సోనిక్ మిసైళ్లు, బ్యాలిస్టిక్ మరియు క్రూయిజ్ మిసైళ్లు, స్పేస్ మానిటరింగ్ సిస్టమ్స్, డ్రోన్లు, యాంటీ డ్రోన్ టెక్నాలజీలు, క్వాంటమ్ టెక్నాలజీలు, లేజర్ ఆధారిత ఆయుధాలు, ఏ.ఐ మరియు డీప్ లెర్నింగ్ వంటి అనేక ఆధునిక రక్షణ సాంకేతికతలు అభివృద్ధి చేయడం అత్యవసరమని ఆయన తెలిపారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మౌలిక వసతులు, సిమ్యులేషన్ ఫెసిలిటీలను విస్తృతంగా అభివృద్ధి చేయాలని, అకడెమిక్ ఇనిస్టిట్యూట్స్‌లో ప్రత్యేక కోర్సులు ప్రారంభించి రక్షణ రంగంపై అవగాహన పెంచాలని, పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచడానికి పెద్ద స్థాయిలో కృషి చేయాలని జి. విశ్వం గారు సూచించారు. "వికసిత్ భారత్ 2047" లక్ష్యాన్ని సాధించాలంటే స్టార్ట్-అప్ మిషన్‌ను మరింత ఉత్సాహంగా ముందుకు నడపడం అవసరమని ఆయన హితవు పలికారు. తన 30 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకొని డి.ఆర్.డి.ఓలో రాడార్ సిస్టమ్స్, డిఫెన్స్ డిజైన్, ఆపరేషనలైజేషన్‌లో చేసిన కృషిని వివరించిన ఆయన, రాబోయే దశాబ్దాల్లో దేశ రక్షణ రంగం ఎదుర్కొనే అవకాశాలు మరియు సవాళ్లను గుర్తించి ముందుగానే సిద్ధం కావడం ఎంతో కీలకమని స్పష్టం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# థగ్ లైఫ్ ఫలితం..నాన్నను దెబ్బతీయదు

నటి శృతి హాసన్ కామెంట్స్ అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.



# కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టార్టర్ మూవీ

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.


# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. ంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.




# సందేశ సినిమాల్లో.. నారాయణమూర్తిదే పైచేయి

**నటుడు బ్రహ్మానందం కితాబు**



ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ- పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM